www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 2 డిసెంబర్ 2022 | 5 | కాకినాడ

5న నియోజకవర్గ స్థాయి
సిఎం ప్రైజ్ మనీ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ క్రీడా అధికార సంస్థ విజయవాడ వారి ఆదేశాలను అనుసరించి జిల్లాలో ఏడు నియోజకవర్గ స్థాయిలో జరిగిన సీఎం ప్రైజ్ మనీ పోటీల్లో భాగంగా మండల స్థాయిలో విజేతలైన అభ్యర్థులు ఈనెల 5న కాకినాడ జిల్లా ప్రాంగణంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఉదయం 8గంటలకు హాజరవ్వాలని జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కృతికా శుక్లా తెలిపారు. పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ఆధార్ కార్డు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో వెంట తెచ్చుకోవాలన్నారు. ఏడు నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీల్లో విజేతలైన అభ్యర్థులే ఈ జిల్లాస్థాయిలో పాల్గొనాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు.

పిఠాపురంలో ధర్నా చేస్తున్న భవన నిర్మాణ రంగ కార్మికులు, సిఐటియు నాయకులు

నిర్మాణ రంగ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - పిఠాపురం

నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక 29,31 వ వార్డు సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి కుంచే చిన్న, భవన నిర్మాణకార్మిక సంఘం అధ్యక్షులు డి.సత్య నారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తోందన్నారు. గతంలో ఏదైతే పరిహారాలు కోసం కార్మికులు పెట్టుకున్న దరఖాస్తులు ప్రభుత్వం చెప్పేంతవరకు క్లెయిమ్‌లు ఇవ్వొద్దు, కొత్త క్లయిముల్ తీసుకోవద్దని 12, 14 సర్కులర్ జారీ చేసి నిలుపుదల చేశారన్నారు. దానివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నా రని తక్షణం నిలుపుదల చేసిన సంక్షేమ పథకాలు వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి కొత్త క్లయిముల్ తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పిల్లల పెళ్లిళ్లకు 10వ తరగతి నిబంధన పెట్టడం చాలా దుర్మార్గం అని వెంటనే పదవ తరగతి నిబంధనం తొలగించాలని నిర్మాణ కార్మి కులు అందరికీ పెళ్లి కానుక వర్తింప చేయా లని, వెల్ఫేర్ బోర్డ్ నిధులు తరలించిన రూ.1600 కోట్లు తిరిగి బోర్డుకి జమ చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన నిర్మాణ కార్మికులకు వృద్ధాప్య పింఛను ఇవ్వాలని, గ్రూపు కార్మికుడు చనిపోతే భార్యకువితంతు పెన్షన్ అందచేయాల న్నారు. అనంతరం సచివాలయ గ్రూపు అడ్మిన్‌కు సమస్య లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జి వీరబాబు, ఏ మోహనా చార్యులు, కె.రమణ, ఎస్.సత్తిబాబు, డి.గోపాల కృష్ణ, నాగేశ్వరరావు, ఎం.సత్తి బాబు, ఎ.గాంధీ, శంకర్, ప్రకాష్, ప్రసాదకిరణ్, విష్ణు, సూర్య ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

బేవరేజ్ గేటు వద్ద ధర్నా నిర్వహిస్తున్న హమాలీలు, సిఐటియు నాయకులు

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- బేవరేజ్ హమాలీల డిమాండ్

ప్రజాశక్తి - సామర్లకోట

బేవరేజ్ హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించి ఎగుమతి కూలి రేట్లు వెంటనే పెంచాలని కోరుతూ నాల్గవ రోజు గురు వారం స్థానిక ఐఎంఎఫ్ఎల్ డిపో వద్ద యూనియన్ ప్రెసిడెంట్ నాళం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి నరవ సురేష్ కుమార్ మాట్లాడారు. ఏళ్ల తరబడి డిపోలో ఎగుమతి దిగుమతి పనులు చేస్తూ రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుల భాగమైన బేవరేజ్ హమాలీలకు మాత్రం 2021 నుండి ఎగుమతి కూలీ రేట్లు పెంచి ఇచ్చే విషయంలో సిగ్మా కంపెనీ యాజమాన్యం ఏపీ ఎస్ బి సి ఎల్ అధికారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిగ్మా కంపెనీ యాజమాన్యంతో చర్యలు జరిపి 2021 నుండి ఎగుమతి కూలి రేట్లు పెంచి ఇప్పించే బాధ్యత ఎ.పి బిసి ఎల్ వారు పనులు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో సమ్మె చేపడ తామని హెచ్చరించారు. ప్రధానంగా డిపోల వద్ద కార్మికులకు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణం ఉన్నత అధికారులు స్పందించి స్థానిక డిపోల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని, హమాలీల న్యాయమైన డిమాండ్లను తీర్చా లని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సామర్లకోట ప్రజానాట్య మండలి అధ్యక్షులు కరణం ఏడుకొండలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నారపాటి వీరవెంకటరావు, ఉపాధ్యక్షులు బుర్రె ఆదినారాయణ, వి.అప్పలరాజు, వెన్నెల గోవిందు, నక్క ఈశ్వరరావు, బుర్రె శ్రీనివాస్, వీరా అర్జున్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అధిగమిస్తే చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా ఎస్పీ ఎం రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు, కాకినాడ ట్రాఫిక్ పోలీస్ నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డిఫెక్ట్ నెంబర్ ప్లేట్లు, నెంబర్ లేని వాహనాలు, రిజిస్ట్రేషన్ చేయలేని వాహనాలు, ముగ్గురు వ్యక్తులతో నడిపిన వాహనాలపై పలు కేసులు నమోదు చేసినట్టు ట్రాఫిక్ డి.ఎస్.పి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం కాకినాడ టూ టౌన్ పోలీస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 874 వాహనాలకు ఈ చలానా ఫైన్ వేసి, పలువురు కౌన్సెలింగ్ ఇచ్చామని, ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించిన 609 మందికి కూడా పెనాల్టీ విధించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. 21 మంది మైనర్లు డ్రైవింగ్ చేయడాన్ని గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వడమే కాక మరో సారి ఇటువంటివి జరిగితే శిక్షకు అర్హులు అవుతారని హెచ్చరించామన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ప్రభుత్వ సూచించిన హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ మాత్రమే ఉపయోగించాలన్నారు. వాహనాలు యొక్క నెంబర్ ప్లేట్ పైన ఎటువంటి పేర్లు బొమ్మలు స్టిక్కర్స్ ఉండరాదని, వాహనాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉండాలన్నారు. 2022వ సంవత్సరంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 1003 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామ న్నారు. పట్టుబడిన వారిని కాకినాడ ఐదవ ఏజెఎఫ్‌సిఎం కోర్టులోప్రవేశపెట్టగా 626 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.58,00,500 జరిమానా విధించడ మైందని, మరో 18 మందికి ఏడు రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేందుకు ఆర్‌టిఏ అధికారులకు పంపిపనట్టు తెలిపారు కాకినాడ ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని, ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతంలో గాని, పార్కింగ్ ప్లేస్ లేని ప్రదేశంలో వాహనాలను నిలిపితే ట్రాఫిక్ ఫైన్స్ విధిస్తామన్నారు పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే ఆటోలు పరిమితికి మించి ఎక్కిస్తున్నారని ఇది చాలా ప్రమాదకరమైందని, తక్షణం ఆటో యజమానులు దీనిపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ కృష్ణ చైతన్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డిఫెక్టివ్ నంబర్ ప్లేట్లు చూపుతున్న ట్రాఫిక్ డిఎస్‌పి వెంకటేశ్వరరావు

సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు గురుకుల పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఏమలవరం బాలయోగి గురుకుల పాఠశాల. జూనియర్ కళాశాలను సిపిఎం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వరహాలు గురువారం సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంటే విద్యార్థులకు ప్రశ్నించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని అలాగే విద్యార్థులు త్రాగడానికి అవసరమైన రక్షిత మంచినీరుకు సైతం ఇబ్బందులు పడుతున్నారని అలాగే పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో లేవని తెలిపారు. ఇటువంటి పలు సమస్యలు పాఠశాల పరిశీలనలో మా దృష్టికి వచ్చిందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

జగన్ ఇచ్చిన స్థలం మాకొద్దు..!!

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

జగన్ ఇచ్చిన ఇళ్ల స్థలం మాకొద్దంటూ రమణక్కపేట గ్రామానికి చెందిన ఒక మహిళ ఎంఎల్‌ఎ ఎదుట తెలిపింది, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా గురువారం పిఠాపురం నియోజవర్గ ఎమ్మెల్యే పెండెం దొరబాబు రమణక్కపేట గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంలో ఆ గ్రామానికి చెందిన ఒక మహిళ జగన్ కల్పించిన ఇళ్ల స్థలాలు మాకు వద్దంటూ ఎంఎల్‌ఎ తెలిపింది. గ్రామ శివారు ఎస్‌సి పేటకు చేర్చి స్థలాలు ఇవ్వడం సరికాదని ఆమె ఎంఎల్‌ఎకు తెలిపింది. కుల మతాలకు అతీతంగా జగన్ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంఎల్‌ఎ దొరబాబు ఆ మహిళకు నచ్చజెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఏడిబి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఈనెల 2 వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఏడిబి రోడ్డు పేజ్ -2 లో ఇండస్ట్రియల్ పార్క్ నుండి ఆదిత్య కళాశాల వరకు, ఇండస్ట్రియల్ ఏరియా పార్ట్, సూరంపాలెం రోడ్డు జగనన్న కాలనీ ఏరియా, ఆనూరు అగ్రికల్చర్ లైన్, బందావన్ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు ఎఇ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియో గదారులు అంతరాయానికి సహకరించ వలసిందిగా ఎఇ జి.ప్రసాద్ కోరారు.

కార్టూ'నిజం'

తొక్కుడు ఎక్కువ.. నొక్కుడు తక్కువ అయిపోయిందిరా..!!

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ

భయభ్రాంతులకు గురి చేయడం అన్యాయం

ప్రజాశక్తి- పెద్దాపురం

గురువులుగా గౌరవించవలసిన ఉపాధ్యాయులను ప్రభుత్వం భయభ్రాంతు లకు గురి చేయటం అన్యాయమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర్ వర్మ అన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో వి చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగిన యుటిఎఫ్ పెద్దాపురం మండల నూతన కౌన్సిల్ సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారానికి సంబంధించి ఏ ఒక్క నిరసన తెలియజేసినప్పటికీ పోలీసులతో అరెస్టు చేయటం, భయ భ్రాంతులకు గురి చేయటం అన్యాయమన్నారు. దీనికి నిరసనగా జాగరణ నిర్వహించారన్నారు.అనంతరం నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరి గింది. యుటిఎఫ్ మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా ఎంఇ. కృపావరం, అధ్యక్షులుగా యు సూర్యనారాయణ,అసోసియేట్ ప్రెసిడెంట్ గా డి జానకి రామయ్య, అసోసియేట్ మహిళా ప్రెసిడెంట్‌గా ఆర్.లక్ష్మీ తులసి, జనరల్ సెక్రెటరీగా వి శివశంకర్, కోశాధికారిగా కె.సూరిబాబు ఎంపికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సాయిరాం వ్యవహరించారు. కార్యక్రమంలో బి అనంతరావు, సీతారామారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న అజ శర్మ

మతం పేరుతో కార్పొరేట్లకు బిజెపి ఊడిగం

- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజశర్మ

ప్రజాశక్తి - పెద్దాపురం

మతాన్ని అడ్డుపెట్టుకుని బిజెపి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని ఉత్తరాంధ్ర అభివద్ధి వేదిక కన్వీనర్ ఏ అజశర్మ అన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణ బాబు అధ్యక్షతన జరిగిన గురజాడ వర్ధంతి, యుటిఎఫ్ నాయకులు లక్ష్మీ నరసింహారావు 8వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని '30 ఏళ్లు-ప్రస్తుత పరిస్థితి' అనే అంశంపై ప్రసంగించారు. బాబ్రీ మసీదు కూల్చివేత కార్పొరేట్‌ల కను సన్నల్లోనే జరిగిందన్నారు. బిజెపి దన్ను తోనే కార్పొరేట్ శక్తులు దినదినాభివద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోను అధికారంలోకి రావడానికి బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తుందన్నారు. మతం పేరుతో భావోద్వేగాలను సృష్టించి మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జరిగే ఉద్యమాలను, ప్రశ్నించే గొంతులను నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తోంద న్నారు. అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ఇతర పార్టీల నేతలను ప్రలోభాలతో పార్టీలో కలుపు కుని ఇతర పార్టీలను నిర్వీర్యం చేస్తోందన్నారు. ఈ తరుణంలో దేశం కోసం,రాజ్యాంగం పరిరక్షణ కోసం బిజెపిని గద్దె దించవలసిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ సభా కార్యక్రమానికి ముందు గురజాడ అప్పారావు, లక్ష్మీ నరసింహారావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో పెద్దాపురం చరిత్ర పరిశోధకులు వంగలపూడి శివకృష్ణ, మధుకుమార్, శివ శంకర్, కట్టమూరు సూరిబాబు, కట్టా సూర్య శంకర్, రొంగల వీర్రాజు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ,సాయిరాం, వి.వి.ఆర్. సీతారామారావు, బి.అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

- మాల కార్పొరేషన్ చైర్మన్ అమ్మాజీ

ప్రజాశక్తి - కోటనందూరు

దళిత ప్రజా ప్రతినిధులు అందరూ ఐక్యంగా ఉండి దళితవాడలను అభివద్ధి చేయాలని ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ పెద పాటి అమ్మాజీ తూర్పు గోదావరి ఉమ్మడి జిల్లాల సర్పంచుల సమైక్య అధ్యక్షులు శెట్టి బత్తుల కుమార్ రాజా అన్నారు. గురువారం నాడు ఎన్ఎస్. పట్నం గ్రామ సమీపంలో కోటనందూరు, తొండంగి, తుని, తుని రూరల్ మండలాల్లో ఉన్న దళిత వైసిపి ప్రజాప్రతినిధులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమ్మాజీ కుమార్ రాజా పాల్గొన్నారు . రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా సహకారంతో దళిత ప్రజాప్రతి నిధులు అందరూ ఐక్యంగా ఉండి దళిత వాడలను అభివృద్ధి పరచాలని అమ్మాజీ అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ దళితుల అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించి, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరుస్తున్నారని కుమార్ రాజా అన్నారు. కొన్ని గ్రామాలలో ఎస్సీలుగా ఉన్న సర్పంచులు ఎంపీటీసీలకు వారిని స్వేచ్ఛగా పాలన చేయనీయకుండా దళితేతరులు పెత్తనం చెలాయి స్తున్నారని కొంతమంది సర్పంచులు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల దళితవాడలో అనేకమైన సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించ లేకపోతున్నామని వ్యక్తం చేశారు. తుని నియోజకవర్గంలో ఉన్న ఎస్‌సి వైసిపి దళిత ప్రజాప్రతినిధులు కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. కమిటీల ద్వారా దళితుల సమస్యలను మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో కోటనందూరు మండల కోఆప్షన్ సభ్యులు కోట సత్తిబాబు, తొండంగి మండల అధ్యక్షులు అంగులూరి అరుణ్ కుమార్, బోడపాటి శ్రీను, గార శ్రీను, సర్పంచులు లంక కృపానందం, జిగతల వీరబాబు, బర్రె అప్పారావు పలువురు ఎంపిటిసిలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఎన్ఎన్ఎ పట్నంలో సమైక్య సమ్మేళనంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళలర్పిస్తున్న దళిత ప్రజాప్రతినిధులు

సమష్టిగా ఎయిడ్స్‌ను రూపు మాపాలి

ఉత్సాహంగా ఎయిడ్స్ డే ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణకు సరైన అవగాహన ముఖ్యమని సంకోచాలు వీడి సమష్టిగా రూపు మాపాలని, వ్యాధి ప్రభావిత వ్యక్తులకు బాసటగా నిలవాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపు నిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లాలో ముఖ్య కేంద్రాల్లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

కాకినాడ కలెక్టరేట్ స్పందనహాల్‌లో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన హెచ్‌ఐవీ ఎయిడ్స్ ప్రభావిత చిన్నారుల్లో మనోధైర్యం నింపేం దుకు, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసేలా ప్రోత్సహించేందుకు కమ్యూనిటీ లంచ్ ఏర్పాటు చేశారు. చిన్నారులతో కలిసి కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వివిధ సంస్థల కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు మధ్యాహ్న భోజనం చేశారు. చిన్నారులతో ముచ్చటించి మీకు అండగా మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఓఎన్‌జీసీ, రిలయన్స్, భీమాబాయి మహిళా మండలి సంస్థలు సమకూర్చిన న్యూట్రిషన్ కిట్లను చిన్నారులకు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ గత ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు జిల్లాలో సాధారణ జనాభాలో 30,287 మంది వ్యక్తులకు పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా 34,403 మందికి పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో 448 మంది పాజిటివ్ వ్యక్తులను గుర్తించి, ఏఆర్‌టీ కేంద్రాలతో అనుసంధానించినట్లు వివరించారు. పాజిటివ్ తల్లి నుంచి బిడ్డకు వ్యాధి సంక్రమించకుండా 99.6 శాతం మేర నివారించామన్నారు. 434 మంది చిన్నారుల్లో కేవలం ఇద్దరికి మాత్రమే (0.4 శాతం) సంక్రమించినట్లు వివరిం చారు. రిలయన్స్, ఓఎన్‌జీసీ, చేయూత, భీమాబాయి మహిళా మండలి తదితర సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో కాకినాడ పీఆర్ కళాశాల, అన్నవరం మహిళా జూనియర్ కళాశాల విద్యార్థు లకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు మొదటి బహుమతిగా రూ.4 వేలు, ద్వితీయ బహుమతి రూ. 2,500, తృతీయ బహుమతి రూ. 1,500 చెక్కులను అందజేశారు. జిల్లాలో ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కార్యక్రమాల్లో విశేష సేవలందించిన అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కలెక్టర్, ఎస్పీ, కుడా ఛైర్‌పర్సన్ సత్కరిం చారు. బాధిత చిన్నారుల సంక్షేమం కోసం కాకినాడకు చెందిన సోల్‌మేట్స్ బృందం రూ. 1.35 లక్షల చెక్కును అందజేసింది. కార్యక్రమంలో జడ్‌పి సీఈవో ఎన్‌వీవీ సత్యనా రాయణ, డీఎం హెచ్‌వో డాక్టర్ ఎం.శాంతిప్రభ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ ఆర్.రమేష్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ జి.ఆదిలింగం, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణిబీ రిల యన్స్ సీఎస్ఆర్ విభాగం హెడ్ పి.సుబ్రహ్మణ్యం, ఓఎన్‌జీసీ అసెట్ మేనేజర్ ఆదేష్ కుమార్, చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎం.రవికుమార్, భీమాబాయి మహిళా మండలి ప్రతినిధి వి.నందివర్ధన పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్ :** కాకినాడ ఐడియల్ కళాశాల ఆర్ట్స్ అండ్ సైన్సెస్(ఏ) ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలోకళాశాల ప్రాంగణం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పిన్సిపాల్ డాక్టర్ టీ.సత్య నారాయణ, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ స్టీవెన్ రాజు , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వైఆర్ఎల్ చౌదరి, విద్యార్థులు పాల్గొన్నారు. **కాకినాడ జెఎన్‌టియుకె** ఎన్ఎస్ఎస్ వాలంటరీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యు సి ఈ కే వైస్ ప్రిన్సిపాల్ కె. మీరా సాహెబ్, యుసిఇకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కె.దుర్గా గంగారావు, ఝాన్సీలక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు. **జగ్గంపేట** లోని స్వచ్ఛంద అభ్యుదయ సంస్థ డివో ఇయాల పద్మలత ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో జగ్గంపేట ఎంపిపి అత్తులూరి నాగబాబు, జగ్గంపేట వైస్ సర్పంచ్ బండారు రాజా పాల్గొని ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. **పెద్దాపురం** దర్గా సెంటర్లోని వైజ్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ర్యాలీని మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ ప్రారంభించి మానవహారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ఏ శ్రీనివాస్, మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతల పాటి అప్పలకొండ, డిపిఎంఒ శ్రీనివాస్, ఐసిఐసి కౌన్సిలర్ బి శ్రీనివాసరావు, వైజ్ పిడి డి దేవి, మేనేజర్ రాజు, వి. జార్జి ముల్లర్, విద్యార్థులు పాల్గొన్నారు. **మహారాణి కళాశాల** ఎన్ఎస్ఎస్ యూనిట్-5 ఆధ్వర్యంలో గురువారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ప్రిన్సిపాల్ టి. వీరయ్య చౌదరి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం తాతాజీ పాల్గొన్నారు. **తాళ్లరేవు:** తాళ్ళరేవు పురవీధుల్లో హెచ్.ఐ.వి. (ఎయిడ్స్) వ్యాధిని ద్వేషించండి. రోగిని కాదు అంటూ గాడిమొగ పిహెచ్‌సి వైద్యాధి. కారిణి డాక్టర్ జయ భార్గవి, ఎన్. శ్యామల ఆధ్వర్యంలో తాళ్ళరేవు సంతపేట నుంచి మెయిన్ రోడ్డుపై ర్యాలీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ సీతామహాలక్ష్మి, ఏఎన్ఎంలు రోజా, జ్యోతి, రత్నం, ప్రమీల రాణి, బి లక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **పిఠాపురం** :12వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఏ వాసంతి ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మెడికల్ సెంటర్(సిఎంసి) నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏజిపి శాఖ నాగేశ్వర రావు, న్యాయవాదులు బి.గౌరీమణి, ఎన్ కష్ణవేణి, ఉదయ్, డాక్టర్ అమతలాల్, డాక్టర్ కెనడి, ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పిఠాపురం ప్రభుత్వా సుపత్రిలో ఎయిడ్స్ వ్యాధిగ్ర స్తులకు ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు ఫ్రూట్స్ దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు. దాత పెచ్చెట్టి ఆనంద్, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ బొజ్జ దొరబాబు పాల్గొన్నారు.

చిన్నారులతో కలిసి కమ్యూనిటీ లంచ్‌లో పాల్గొన్న కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు

జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

జగ్గంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపిపి నాగబాబు, ఉప సర్పంచ్ బండారు రాజా

తాళ్లరేవులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ మండల మహాసభ డిమాండ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల నూతన అధ్యక్ష కార్యదర్శులు బాలు, దినేష్

తాళ్లరేవు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో డిమాండ్ చేశారు. మండల ఎస్ఎఫ్ఐ మహాసభ స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మండల అధ్యక్షురాలు జి. శశినిర్మల అధ్యక్ష తన జరిగింది. ముందుగా స్వాతం త్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఎజెండాతో ఎస్.ఎఫ్.ఐ జెండాను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. రాజా ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యా ర్థులు డిగ్రీ స్థాయి విద్య అభ్యసించడానికి కాకినాడ దూరంగా ఉన్నందున తాళ్లరేవు మండ లంలో నూతన డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాళ్లరేవులో ఎస్‌సి, బిసి కళాశాల విద్యార్థులకు నూతన హాస్టల్ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. రాజా సమక్షంలో 18 మంది తో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. **నూతన మండల కమిటీ :** ఎస్ఎఫ్ఐ నూతన మండల అధ్యక్షులు ఎ.బాలు, కార్యదర్శి జి. దినేష్ ఎన్నికయ్యారు. మండల బాలికల కన్వీనర్‌గా జి.శశినిర్మల ఎన్నిక అయ్యారు. మండల ఉపాధ్యక్షులు మనోహర్, సాయి శ్రీ, మహాలక్ష్మి, సహాయ కార్యదర్శిలు భార్గవి, వీరబాబు, హరిని, జీవన రాణి ఎంపికయ్యారు. కమిటి సభ్యులు హర్షిత, కీర్తన, కావ్యశ్రీ, సుప్రియ దమయంతి, రమణ, పావని, వెంకట దుర్గా పాల్గొన్నారు.

ట్యాంకు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నంలో రూ.48.5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు గురువారం హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, ఏఎంసి మాజీ చైర్మన్ ముత్యాల రాజబ్బాయి, సర్పంచ్ చీకట్ల లక్ష్మి, సొసైటీ ప్రెసిడెంట్ నల్లల నాగేంద్రబాబు, ఏఎంసి చైర్ పర్సన్ వల్లూరి జ్యోతి, కంటే వీరరాఘవరావు, గుణ్ణం వీరభద్రరావు, పుట్టా వెంకటరావు,మార్ని పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రైల్వే స్టేషన్ ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రైల్వే బుకింగ్ కౌంటర్ పక్కన సుమారు 45 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి మతి చెందినట్లు తెలిపారు. స్టేషన్ ఎస్ఎస్ కె.సత్యనారాయణస్వామి ఇచ్చిన సమాచారంపై ఆర్‌పిఎఫ్ ఎస్ఐ బి.లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు.

అధికారులపై దాడికి యత్నం

సారా వ్యాపారులపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

సారా తయారీ, అమ్మకాలపై ఎక్సైజ్ అధికారులు కటువుగా వ్యవహరించడంతో సహనం కోల్పోయిన సారా వ్యాపారులు దాడికి యత్నించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాలు ఉన్నాయి. సీతానగరంలోని శిబ్బలవారి పేటకు చెందిన ఒక వ్యక్తి సారా ఉత్పత్తులున్నాయని సమాచారం మేరకు కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తన సిబ్బందితో సహా దాడి చేసి పట్టుకున్నారు. అక్రమ సారా తరలిస్తున్న వ్యక్తిని తీసుకు రావడానికి ప్రయత్నించడంతో సారా వ్యాపారి సంబంధించిన బంధువు ఒకరు సంబంధిత సిబ్బంది విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా వాళ్లపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రతిఘటించిన సిబ్బంది తక్షణం సీతానగరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేశారని సిఐ సత్యనారాయణ తెలిపారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక బైపాస్ రోడ్డులోని రైతు వల్లూరి శ్రీనివాసుకు చెందిన గడ్డివామి గురువారం దగ్ధమైంది. రైతులు ఇచ్చిన సమాచారం మేరకు మండపేట అగ్నిమాపక అధికారి జె.హనుమంతరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గడ్డివామి పైన ఉన్న విద్యుత్ వైర్లపై వర్షలు పడడంతో వైర్లు కలిసిపోవడంతో నిప్పులు చెలరేగాయి. ఇవి గడ్డివామిపై పడటంతో దగ్ధమైంది. సుమారు రూ.50 వేల నష్టం ఉంటుందని ఫైర్ అధికారి తెలిపారు.

సచివాలయంలో డిఎల్‌డిఒ తనిఖీలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలో జగన్నాయకులపాలెం సచివాలయాన్ని రామచంద్రపురం డిఎల్‌డిఒ శాంతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులను, హాజరుపట్టీని పరిశీలించారు. సచివాలయంలో సంక్షేమ క్యాలెండర్, నవరత్నాలకు సంబంధించిన పోస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సిబ్బంది పనితీరుపై సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపిడిఒ కీర్తి స్పందన, సెక్రటరీ ప్రసాద్‌రెడ్డి, విఆర్‌ఒ సత్యగౌరి, వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ సాగే రాజేష్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు దాట్ల పరామర్శ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మాతృవియోగంతో బాధపడుతున్న కాట్రేనికోన మండల కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు గంధి శ్రీనివాసరావును టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల బుచ్చిబాబు గురువారం పరామర్శించారు. ఆయన తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఆర్యవైశ్య నాయకులు కంచర్ల రామకృష్ణ, మేటమల్లి సత్యనారాయణమూర్తి, భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, శెట్టిబలిజ సాధికార కమిటీ సభ్యులు విత్తనాల వెంకటరమణ, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు విత్తనాల బుజ్జి, నాయకులు వాసంశెట్టి రాజేశ్వరరావు, కడలి సత్యనారాయణ, కోటిపల్లి సత్యనారాయణ, వీరబాబు, బీర అంబేద్కర్, లోవరాజు, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎంఎల్‌ఎ వేగుళ్ల పరామర్శ

ప్రజాశక్తి -మండపేట

స్థానిక 3, 16 వార్డులలో ఇటీవల మరణించిన వేలిచేటి భార్గవి, గనిశెట్టి నాగమణి కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

యు.కొత్తపల్లి మండలంలో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటన్నర వరకు ఉప్పాడ, అమీనాబాద్, కొత్తపల్లి, కుతుకుడుమిల్లి, కొమరగిరి, గోర్స, కొండవరం, ఇసుకపల్లి, పోలిమేరి వారి పాకలు, ఎండపల్లి, నాగులపల్లి, ఉప్పరగూడెం, రమణక్కపేట, పొన్నాడ, కోనపాపేట, మూలపేట, అమరవల్లి, రామన్నపాలెం, అలాగే పిఠాపురం మండలంలో మాధవపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ జి ప్రసాద్ తెలిపారు. **కాజులూరు:** సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మరమ్మతులు కారణంగా తిప్పరాజు పాలెం అయిత పూడి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు అందరూ సహకరించాలని ఏఇ జి.ప్రసాద్ తెలిపారు.

శాంతివర్ధన సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - పెద్దాపురం

వికలాంగ బాలల కోసం శాంతి వర్ధన పాఠశాల సేవలు మరువలేనివని వ్యవసాయ శాఖ ఎడి ఎ.దైవకుమార్ అన్నారు. పులిమేరులోని శాంతి వర్ధన వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పాఠశాలలో వైజయంతి కేర్ ప్రాజెక్టు సహాయంతో సేవలు పొందుతున్న 30 మంది హెచ్ఐవి ప్రభావిత బాలలకు ఎడి దైవకుమార్, సుమనసాయి వ్యాధి నిరోధక శక్తిని పెంచే పౌష్టికాహార దినుసులతో పాటు మల్టీ విటమిన్ టాబ్లెట్స్, ఎనర్జీ డ్రింకులు, వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, ప్రిన్సిపాల్ ఆర్ సత్య, వైఆర్‌జిసిపి కేర్ టేకర్ సాయి, పాఠశాల ఎఒ వేణుగోపాల్, బాబి, శాంతివర్ధన్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌ఎ నిర్ణయాలతో సంబంధం లేదు

టిడిపి కాకినాడ రూరల్ నాయకులు

ప్రజాశక్తి- కరప

కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు సొంత నిర్ణయాలతో చేపట్టే కార్యక్రమాలకు తమకు ఎటువంటి సంబంధం లేదని టిడిపి రూరల్ నాయకులు తెలిపారు. గురువారం కరప గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవు వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు రామదేవు సీతయ్యదొర, ఎంపిటిసి సభ్యులు వినోద్, సిహెచ్.జగన్, నాయకులు కాకరపల్లి చలపతిరావు, కొల్లాబత్తుల అప్పారావు మాటాడారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. రూరల్ మాజీ ఎంఎల్‌ఎ

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

అనంతలక్ష్మి సత్తిబాబు వారి సొంత నిర్ణయాలతో చేపట్టిన కార్యక్రమానికి తాము హాజరుకాబోమని స్పష్టం చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో తామెవ్వరూ పాల్గొనబోమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొక్క రవి గుబ్బల ప్రసాద్ కంటిపూడి వెంకట రత్నం చౌదరి బెంజిమెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.206 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లాలో ఖరీఫ్‌కు సంబంధించి ఇప్పటి వరకూ రూ.206 కోట్ల విలువైన 1,04,974 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని జెసి సిహెచ్.శ్రీధర్ తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 2.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలోని ఆర్‌బికెల పరిధిలో 239 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకూ 36.83 శాతం ధాన్యాన్ని 18,605 మంది రైతుల నుంచి సేకరించామని తెలిపారు.

'నాడు-నేడు'తో పాఠశాలల రూపురేఖల మార్పు

ప్రజాశక్తి -కాట్రేనికోన

నాడు-నేడు కార్యక్రమంతో వైసిపి ప్రభుత్వ హయాల్లో పాఠశాలల రూపురేఖలు మారాయని జడ్‌పిటిసి సభ్యులు నేల కిశోర్‌కుమార్ అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలయ కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకంలో భాగంగా కందికుప్ప పంచాయతి బొజ్జావారిపేట ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ కోసం రూ.16 లక్షల కేటాయించారు. ఈ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లగల వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు వై.సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు జి.గుణవేణుకుమార్, హెచ్‌ఎం టి.షర్మిల, సిఆర్‌పి పాము రవికుమార్, గ్రామ కమిటీ కన్వీనర్ వై.క్షణరావు, నాయకులు నాయకులు అప్పారావు, జె.వరప్రసాద్, బి.అప్పారావు, వి.శరత్, ఎన్.ధనరాజు, బి.రవివర్మ, దాసరి ధన ప్రసాద్, కాశి భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ దత్త జయంతి సప్తహ హోత్సవం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో శ్రీదత్త జయంతి సప్తహ మహోత్సవాలు గురువారం ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. పలువురు భక్తులు పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఇఒ సౌజన్యప్రభాకర్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రెడ్డెం జనార్ధన్‌రావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పైండా శ్రీరామ్మూర్తి, ముమ్మిడి శ్రీహరి, చెక్క దత్తచలపతి, ఎ.మహాలక్ష్మి, ఎన్.సూర్యప్రసాద్,ఎం.విజయలక్ష్మి, జి.రమణమ్మ, కె.దేవి, డి.వెంకట సుబ్రహ్మణ్యం, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఫ్యాషన్ టెక్నాలజీ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ కళాశాలలో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్స్‌లో భాగంగా విద్యార్థినీలకు 3 నెలలు టైలరింగ్ శిక్షణను లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎస్ సుధారాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రస్తుతం ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉద్యోగా వకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. శిక్షణానంతరం కుట్టు మిషన్‌లను అందించనున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సేపేని సురేష్, నాయకులు కర్రి ఆదినారాయణ రెడ్డి, ఎంజేఎఫ్ లు చిత్తులూరి వీర్రాజు (రాజా), ఎన్ నారాయణరావు, క్లబ్ మెంబర్స్, టైలరింగ్ టీచర్ ప్రిన్సిపాల్ పి శ్రీరామమూర్తి, లెక్చరర్స్ కె సుధా రాణి, కె లలితా కుమారి, కోర్స్ కమీర్షియల్ గవర్నమెంట్ టెక్నాలజీ, పాల్గొన్నారు.

శిక్షణను ప్రారంభిస్తున్న సుధారాణి తదితరులు

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఇప్పటి వరకు రైతు భరోసా పొందన రైతులు ఈ నెల రెండో తేదీలోగా రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.పవిత్ర గురువారం తెలిపారు. పిఎం కిసాన్ సమ్మన్ నిధి పథకం కింద లబ్ధి పొందుతున్న రైతులందరూ ఇకెవైసిని తప్పని సరిగా చేయించు కోవాలన్నారు. ఇకెవైసి చేసుకుంటేనే కేంద్ర ప్రభుత్వం అందించే రూ.2వేలు ఇన్‌స్టాల్‌మెంట్ కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు రైతు భరోసా పొందని రైతులు ఉంటే 2023 కి గానూ ఆర్‌బికెలో ఈనెల 2వ తేదీ నాటికి ఆర్జీ పెట్టుకోవాలని ఆమె తెలిపారు.

విజేస్ ఆధ్వర్యంలోఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి- రాజానగరం

స్థానిక దివాన్‌చెరువులోని విజేస్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడారు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం ద్వారా నివారించొచ్చన్నారు. కరస్పాండెంట్, సెక్రటరీ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్ ప్రాణాంతకం కాదు, అంటువ్యాధి కాదన్నారు. ఎయిడ్స్ రోగులు ఇమ్యూనిటీని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ పివి.కిశోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విజేస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సర్పంచ్ బుల్లియ్యకు రమణారావు పరామర్శ

ఉప్పలగుప్తం : భార్యా వియోగంతో బాధపడుతున్న గోపవరం సర్పంచ్ కుంచే బుల్లియ్యను వైసిపి అమలాపురం నియోజకవర్గం యువజన నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం పరామర్శించారు. బుల్లియ్య సతీమణి శారద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుల్లియ్య భార్య శారద(65) బుధవారం మృతి చెందారు. పరామర్శించిన వారిలో ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, వార్డు సభ్యుడు మధుర వెంకటేష్, పి.మోహన్ తదితరులున్నారు.

సమగ్ర ఓటర్ల జాబితాయే లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పన దిశగా విధుల్లో ఉన్న సిబ్బంది పని చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్ సూచించారు. గురువారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ పై బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. ప్రతి బిఎల్‌ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితా ప్రకారం పరిశీలన చేయాలన్నారు. ప్రస్తుత జాబితా ప్రకారం ఓటర్లు స్థితిని పరిశీలించడంతో పాటు వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే కొత్త ఓటర్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా స్వీకరించాలని సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలలో తప్పులు సరి చేయడం వంటి దరఖాస్తులను కూడా స్వీకరించవచ్చునన్నారు. మరోవైపు ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. రామచంద్రపురం తహశీల్దార్ తేజేశ్వరరావు సమావేశానికి విచ్చేసిన బిఎల్‌ఓ లు, వీఆర్వోలకు శిక్షణను ఇచ్చారు. సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, తహశీల్దార్ వై హెచ్ ఎస్ సతీష్, పలువురు ఏఈఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురి ఎంపిక

ప్రజాశక్తి - పిఠాపురం, కాజులూరు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ క్రీడా మైదానంలో బాల బాలికలకు అండర్-14,17,19 విభాగాల్లో రగ్బీ, ఆర్చరీ టైక్వాండో క్రీడలకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ జూనియర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు, అండర్ 14,17 స్కూల్ గేమ్స్ సెక్రటరీ బి ప్రసాద్, అండర్ 19 గేమ్స్ సెక్రటరీ వై తాతబ్బాయి, జిల్లా పిఈటి అసోసియేషన్ అధ్యక్షులువి రవిరాజు జిల్లా రగ్బీ సంఘ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి నాగేంద్ర కుమార్‌లు ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా నుండి సుమారు 200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు సుమారు 70 మంది క్రీడాకారులు త్వరలో కర్నూలులో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లోనూ, కడపలో జరగబోయే రాష్ట్రస్థాయి టైక్వాండో, ఆర్చరీ పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపిక చేశారు. ఈ పోటీలు డిఇఒ హైస్కూల్ ఎడ్యుకేషన్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సహకారంతో ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలకు టెక్నికల్ కమిటీగా సాల్మన్ రాజ్, సునీల్ దేశాయ్, జెఎన్ఎస్.గోపాలకృష్ణ, హరిబాబు, అర్జునరావు, వంశీ, అఖిల్ సాయి, పి.లక్ష్మణరావు వ్యవహరించారు.

కాజులూరు : రాష్ట్రస్థాయి పోటీలకు 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారని గొల్లపాలెం జడ్‌పి హైస్కూల్ హెచ్ఎం కే.వెంకటలక్ష్మి గురువారం తెలిపారు. కరప మండలం పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్, బేస్ బాల్ ఎంపికలో గొల్లపాలెం జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కరిచారు. అండర్-17 సాఫ్ట్ బాల్ విభాగంలో కె.మధు వీర చరణ్, వి.రవితేజ, ఎన్.భువనేశ్వరి, వై. జాహ్నవి ఎంపికయ్యారు. అండర్-17 బేస్ బాల్ విభాగంలో బి.బాల యువరాజ్, వైవి. జయ రామ కిషన్, ఎ.ఎ.కనకమహాలక్ష్మి, పి.రూపసాయిఈశ్వరి ఎంపికయ్యారు. అండర్-14 సాఫ్ట్ బాల్ విభాగంలో పి.శ్యామ్ కుమార్, ఎం.వికాస్, ఎం.దుర్గ, ఎం.ఈశ్వరి ఎంపిక కాగా, అండర్-14 బేస్ బాల్ విభాగంలో ఆర్.పవిత్ర, పి.అక్షయ ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు ఈ నెల ఏలూరు, శ్రీకాకుళం, కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని హెచ్ఎం. వెంకట లక్ష్మి తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

DBS
DBS Bank India Limited
కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
08813-231232

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపిన వారు తమ బాకీలను చెల్లించి యుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలు **ది.07-12-2022 బుధవారం మధ్యాహ్నం 2:30 ని॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలను జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.07-12-2022 బుధవారం మధ్యాహ్నం గం॥ 2:30 ని॥ల లోపు రూ. 1000/- అడ్వాన్సుగా చెల్లించవలయును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుటకు కానీ, వాయిదా వేయుటకు కానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా, బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. మరియు వేలము తదితర ఖర్చుల వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు నోటీసులు వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిగా తెలియజేయటమైనది.

నెం.	గోల్డ్‌లోను అకౌంటు నెం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	గ్రాములు
1	0327772000003823	(లేటు) షేక్ అతావుల్లా, S/o. హుస్సేన్ జానీ, డో.నెం. 12-7-18-1, వెజిటబుల్ మార్కెట్, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534 350.	31.800
2	0327773000031929	గంగాధర్ లక్ష్మి మానుకొండ, W/o. సుబ్బారావు, డో.నెం. 7-2-12, నాళంవారి వీధి, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534 350.	19.000

తేది:30-11-2022
ప్రదేశం: కొవ్వూరు
సం/- **బ్రాంచి మేనేజర్, డి.బి.యస్. బ్యాంకు ఇండియా లి॥ కొవ్వూరు, తూ॥గో॥జిల్లా**

పిఠాపురం పురపాలక సంఘం
టెండరు-కం-వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘములో తేది.07-12-2022న ఈ క్రింది చూపిన విధముగా టెండరు-కం-వేలం నిర్వహించబడుచున్నది.

వ.నెం	వివరము	టెండరు దాఖలు సమయము	వేలం నిర్వహించు సమయము	ధరావత్తు	సాల్వెన్సీ
1	కుమారపురం హెడ్ వాటర్ వర్క్స్ వద్దగల పచ్చగడ్డి మరియు ఇతర ఫలసాయం అనుభవించుటకు	ఉదయం 11:00 గంటల నుండి సాయంత్ర 4:00 గంటల వరకు	సాయంత్రం 4:30 లకు	50,000/-	3,00,000/-
2	మార్కెట్ లోపల 27 నెం. షాపింగ్ కాంప్లెక్స్‌లో 6,24,25,26 & 27 షాపులను 3 సం॥ల పాటు లీజుకు ఇచ్చుటకు	ఉదయం 11:00 గంటల నుండి సాయంత్ర 4:00 గంటల వరకు	సాయంత్రం 4:45 లకు	10,000/-	1,00,000/-
3	పట్టణములోని వివిధ ప్రాంతాలలో ఉన్న కొబ్బరిచెట్లు ఫలసాయం అనుభవించుటకు	ఉదయం 11:00 గంటల నుండి సాయంత్ర 4:00 గంటల వరకు	సాయంత్రం 05:00 లకు	20,000/-	1,00,000/-

కావున ఆశక్తి గలవారు పై చూపిన టెండరు-కం-వేలం కార్యక్రమంలో పాల్గొనగలరు. మిగతా విషయములు ఆఫీసు పనివేళలో తెలుసుకొనగలరు.
సం/- **యం.రామ్మోహన్,** కమీషనరు, పిఠాపురం పురపాలక సంఘం

In The Court Of Hon'ble 3rd Additional Junior Civil Judge : Kakinada
O.S.No. 26/2022
Between:
State Bank Of India Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada Represented by its Manager, Chilukoti Venkata Sivanaga Kumar, SARC, Kakinada. ...**Plaintiff**
AND
M/s. Ratna Car Travels, rep. by its Managing Partner Rayudu Srinivas & others ...**Defendants**
TO:
5) Mediboina Narasimharao, S/o. Balaram, aged 46 yrs, Business, R/o. D.No. 1-6-15. 3rd Sri Ram Nagar, Kondayyapalem, Bhanugudi Jnc, Kakinada.
పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.30-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెతుపుకొనవలెను.** లేనిఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98662 11196

ప్రకటన
మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : కాకినాడ
H.M.O.P. No. 142/2021
Between:
అండిబోయిన వెంకట రమణ ...పిటీషనర్
మరియు
అండిబోయిన దుర్గ & అనదర్ ...రెస్పాండెంట్స్
To,
R_2 : బత్తిన అప్పారావు @ బుజ్జి
S/o. అప్పారావు, డో.నెం. 2-2-75, ఆంజనేయ స్వామి విగ్రహం ఎదుట వీధి, కుమ్మర లేన్, అగ్రహారం, బస్టాండ్ ప్రక్కన, పిఠాపురం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా **ది. 12-12-2022** సంవత్సరం తేదీ నాటికి పైన తెలిపిన కోర్టులో వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గానీ మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల పై కోర్టులో తెలియపరచవలెను. లేని యెడల సదరు తీర్పు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
R.V. సుబ్రహ్మణ్యం, అడ్వకేట్
పిటీషనర్ తరపు న్యాయవాది
కాకినాడ.
కాకినాడ.
ది. 01-12-2022

దావా సమను ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
O.S.No.107/2016
వాది: ఎస్.వి.వి.ఎస్.ఎస్.వేణుగోపాల్
అండ్
ప్రతివాదులు: పేరి సుబ్రహ్మణ్యం (డైడ్) వగైరా
ప్రతివాది-2:
పాతూరి లక్ష్మి స్నేహ, భర్త: గోపాల కృష్ణం రాజు, C/o. వై.శ్రీరామకుమార్, డోర్.నెం.1-1, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, పనసపాడు, సామర్లకోట మండలం.
పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీపై కోర్టులో వాది అను వారు ప్రతివాదిగా చేర్చమని దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు ఉన్న తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది.08-12-2022 తేది ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
తటవర్తి సత్యనారాయణ
వాది తరుపున అడ్వకేట్,
ఓల్డ్ కాలేజి స్ట్రీట్, పెద్దాపురం.
సెల్: 98856 57091

మహారాజ శ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 64/2015
బిట్వీన్:
1) చిక్కాల వెంకట చంద్రమౌళి
2) కంఠం విజయ సుధ ...వాదులు
మరియు
1) కొండమూరి తులసి బృంధావనం
2) కర్రి రాఘవమ్మ ...ప్రతివాది
2వ ప్రతివాది:
కర్రి రాఘవమ్మ, భర్త: రామకృష్ణ, R/o. గోరింట గ్రామము, పెద్దాపురం మండలం.
పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది.05-12-2022 తేదీకు వాయిదా వేసియున్నారు.** సదరు వాయిదా రోజున శ్రీ కోర్టు వారు ఎదుట ఉదయం గం॥ 10:30లకు స్వయముగా గానీ, ప్లీడరుగారి ద్వారాగానీ హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ:- 05-12-2022
కందా వెంకట రమణ
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 93463 30567

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
I.A.No.791 /2016 in O.S. No.107/2016
పిటీషనరు: ఎస్.వి.వి.ఎస్.ఎస్.వేణుగోపాల్
అండ్
రెస్పాండెంటు: పేరి సుబ్రహ్మణ్యం(డైడ్) వగైరా
రెస్పాండెంటు-2:
పాతూరి లక్ష్మి స్నేహ, భర్త: గోపాల కృష్ణం రాజు, C/o. వై.శ్రీరామకుమార్, డోర్.నెం.1-1, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, పనసపాడు, సామర్లకోట మండలం.
పై నెంబరు దావా పిటీషను పరిహారం నిమిత్తం మీ పై కోర్టులో పిటీషనరు జప్తు పిటీషనులో పార్టిగా చేర్చమని పిటీషను దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది.08-12-2022 తేది ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
తటవర్తి సత్యనారాయణ
పిటీషనర్ తరపున అడ్వకేట్,
ఓల్డ్ కాలేజి స్ట్రీట్, పెద్దాపురం.
సెల్: 98856 57091

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
F.D.I.A.No. 199/2021 in O.S.No. 97/2020
Between:
గుబ్బల సత్యనారాయణ ...పిటీషనరు
మరియు
టేకుమూడి సూర్య భాస్కరరావు ...రెస్పాండెంటు
టు: రెస్పాండెంటు:
టేకుమూడి సూర్య భాస్కరరావు, S/o. కామరాజు, R/o. 4-392/18, జిల్లాపరిషత్ హైస్కూల్, న్యూ గైగులపాడు, కాకినాడ.
పై నెంబరు F.D.I.A.No. 199/2021 in O.S.No. 97/2020 నందు మీరు రెస్పాండెంట్ అయ్యివున్నారు. పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీచేయుటకు ఆర్డరు వేసియున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.09-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥** 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని మీ ఆక్షేపణలు ఉన్నచో దాఖలు చేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమయినది.
షేక్ అమీర్ జాని
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
01-12-22. సెల్: 9642406830

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 142/2022
Between:
గోపు కృష్ణ సత్యనారాయణ ...వాది
అండ్
బుద్దాల వీరవెంకటరమణ ...ప్రతివాది
టు: ప్రతివాది:
బుద్దాల వీర వెంకట రమణ, తండ్రి: నూకరాజు, డో.నెం. 3-36, రామాలయం వీధి, తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం.
పై నెంబరు దావాను వాది తనకు రావలసిన ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం ప్రతివాది అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఐ.ఎ.నెం. 140/2022 పిటీషను దాఖలు చేసి మీ ఆస్తిని తోడజప్తు కూడా చేయించియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం **ది.14-12-2022 సం॥రం తేదీన వాయిదా అయ్యి వున్నది.** సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాగాల ఉమామహేశ్వరరావు
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
01-12-22. సెల్: 86397 16555

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 143/2022
Between:
గోపు బాపన్న దొర ...వాది
అండ్
బుద్దాల వీరవెంకటరమణ ...ప్రతివాది
టు: ప్రతివాది:
బుద్దాల వీర వెంకట రమణ, తండ్రి: నూకరాజు, డో.నెం. 3-36, రామాలయం వీధి, తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం.
పై నెంబరు దావాను వాది తనకు రావలసిన ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం ప్రతివాది అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఐ.ఎ.నెం. 141/2022 పిటీషను దాఖలు చేసి మీ ఆస్తిని తోడజప్తు కూడా చేయించియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం **ది.14-12-2022 సం॥రం తేదీన వాయిదా అయ్యి వున్నది.** సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాగాల ఉమామహేశ్వరరావు
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
01-12-22. సెల్: 86397 16555

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 144/2022
Between:
సామిరెడ్డి లోవరాజు ...వాది
అండ్
బుద్దాల వీరవెంకటరమణ ...ప్రతివాది
టు: ప్రతివాది:
బుద్దాల వీర వెంకట రమణ, తండ్రి: నూకరాజు, డో.నెం. 3-36, రామాలయం వీధి, తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం.
పై నెంబరు దావాను వాది తనకు రావలసిన ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం ప్రతివాది అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఐ.ఎ.నెం. 142/2022 పిటీషను దాఖలు చేసి మీ ఆస్తిని తోడజప్తు కూడా చేయించియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం **ది.14-12-2022 సం॥రం తేదీన వాయిదా అయ్యి వున్నది.** సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాగాల ఉమామహేశ్వరరావు
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
01-12-22. సెల్: 86397 16555